క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

పీలేరు రూరల్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృక్షశాస్త్రం అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ వసంతమ్మ ఓ ప్రకటనలో కోరారు. ఎమ్మెస్సీ బోటనీ పూర్తి చేసిన అభ్యర్థులు సంప్రదించాలని కోరారు. ఈ నెల 17లోపు ఒరిజనల్, జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు.

మండల ప్రత్యేక ఆహ్వానితుడిగా ఉదయ్‌కుమార్



పీలేరు : వైఎస్సార్ సీపీ మండల ప్రత్యేక ఆహ్వానితుడిగా టి. ఉదయ్‌కుమార్‌ను నియమించినట్లు ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి తెలిపారు. పీలేరు పట్టణానికి చెందిన ఉదయ్‌కుమార్ వైఎస్సార్ సీపీ అభివృద్ధికి కృషి చేయడం తోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో మండల ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించినట్లు తెలిపారు.

20 లీటర్ల సారా స్వాధీనం

కేవీపల్లె : మండలంలో 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఓ నిందితున్ని అరెస్ట్ చేసినట్లు పీలేరు సెబ్ సీఐ వై. గురుప్రసాద్ తెలిపారు. మండలంలోని గ్యారంపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లె కాలనీలో సారా విక్రిస్తున్నట్లు అందిన సమాచారంతో సెబ్ అధికారులు దాడులు చేశారు. గ్రామానికి చెందిన పి. గంగయ్య సారా కలిగి ఉండగా అరెస్ట్ చేసినట్లు సీఐ తెలిపారు. సెబ్ ఎస్ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది మునిసుందరం, సుధాకర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

గృహరుణాలు సద్వినియోగం చేసుకోండి

బి.కొత్తకోట : గృహ నిర్మాణ సహకార సంఘం ద్వారా మంజూరైన రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పాగొండ ఖలీల్ అన్నారు. బుధవారం స్థానిక గృహనిర్మాణ సంఘ కార్యాలయంలో అఖిలభారత సహకార వారోత్సవాల సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకో ఇంటికి రూ.6 లక్షల వంతున రుణం ఇస్తారన్నారు. ఈ రుణాలను గృహ నిర్మాణాలకు ఉపయోగించుకోవాలని కోరారు. 15 ఏళ్లపాటు వాయిదాలు చెల్లించే వెసలుబాటు ఉందన్నారు. సమావేశంలో సహకార సంఘం అధ్యక్షులు బలరాంరెడ్డి, సహకార అధికారి బి.ఆర్.పద్మ, వైస్‌చైర్మన్ సురేంద్ర, డైరెక్టర్లు శంకర్‌రెడ్డి, నాగరాజు, వలి, రాఘవ, ఫయాజ్ పాల్గొన్నారు.

ఎంపీడీఓగా దిలీప్‌కుమార్



కురబలకోట : కురబలకోట ఎంపీడీఓగా దిలీప్‌కుమార్‌ను నియమించారు. ఇటీవల ఇక్కడ ఎంపీడీఓగా చేరిన హరినారాయనను రాయచోటి కొత్త డివిజన్ కార్యాలయ డీఎల్‌పీఓగా డిప్యుటేషన్‌పై బదిలీ చేశారు. తంబళ్లపల్లె మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీగా పని చేస్తున్న దిలీప్‌కుమార్‌ను ఇక్కడ మరోసారి ఎంపీడీఓగా నియమిస్తూ ఆదేశాలు జారీ అయినట్లు ఎంపీపీ బి. దస్తగిరి తెలిపారు. బుధవారం ఆయన బాధ్య తలు చేపట్టారు. డీఎల్పీఓగా బదిలీపై వెళుతున్న ఎంపీడీఓ హరినారాయనను ఎంపీపీ బి. దస్తగిరితో పాటు మండల పరిషత్, వెలుగు ఉద్యోగులు శాలువతో ఘనంగా సన్మానించారు.

మా భూములు మాకే కావాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు

వాల్మీకిపురం : ఇప్పటికే మదనపల్లి–తిరుపతి జాతీయ రహదారికి భూములు కోల్పోయామని, మిగిలిన భూములైనా మాకే కావాలని రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ ఫిరోజ్ ఖాన్‌కు రైతులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణానికి ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా భూములు ఇచ్చామన్నారు. అయితే మళ్లీ పార్కింగ్‌కు 3.5 ఎకరాల భూమి కావాలంటే ఎక్కడ నుంచి తీసుకురావాలన్నారు. అధికారులు రైతులను ఇబ్బందులు పెట్టకుండా మరోక స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు. ఈ విషయాన్ని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌కు కూడా విన్నవించడం జరిగిందన్నారు విషయాన్ని ఎస్‌హెచ్ ఈడీకి కూడా వినతిపత్రం అందించామన్నారు. కార్యక్రమంలో రైతులు సురేష్ రెడ్డి, శేషాద్రి యాదవ్, నాగభూషన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరామిరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నరసింహులు, నాగార్జునరెడ్డి, సోను, తదితరులు పాల్గొన్నారు.

రూ.4.36 కోట్ల స్త్రీనిధి రుణాల పంపిణీ లక్ష్యం

తంబళ్లపల్లె : మండలంలోని వైఎస్సార్ క్రాంతి పథం మహిళా సంఘ సభ్యులకు రూ.4.36 కోట్లు స్త్రీ నిధి రుణాలను పంపిణీ చేయడమే లక్ష్యంగా ఎంచుకున్నట్లు స్త్రీ నిధి మేనేజర్ అమరావతి తెలిపారు. బుధవారం స్త్రీ శక్తి భవనంలో సంఘమిత్రలు, వీవో లీడర్లతో సమావేశం జరిగింది. మహిళా సభ్యులకు ఇప్పటి వరకు రూ.3.74కోట్ల రుణాలను పంపిణీ చేశామన్నారు. త్వరలో అనుకున్న లక్ష్యాలను చేరేందుకు సీసీలు, సంఘమిత్రలు, వీవోలీడర్లు సమష్టిగా కృషి చేయాలన్నారు.

సంక్షేమ సారథి జగన్‌ను ఆశీర్వదించండి

రామసముద్రం : పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరు మరోమారు ఆశీర్వదించాలని సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, ఎంపీపీ కుసుమకుమారి, జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, కన్వీనర్ నంద, వైస్‌ఎంపీపీ రమణారెడ్డి కోరారు. బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మూగవాడి పంచాయతీలో సర్పంచ్ రత్నమ్మ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. మూగవాడి పంచాయతీ అభివృద్ధికి ప్రజలకు కి రూ.27 కోట్లు ఇప్పటి వరకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. అనంతరం బోర్డును ప్రారంభించి, జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ రాధారెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, సుజ్ఞానమూర్తి, చౌడప్ప, గెవన్న, మునవర్‌బాషా, కృష్ణప్ప, విజయ్‌కుమార్, కిషోర్, సోము, ఎంపీడీఓ నారాయణస్వామి , డీటీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత జగన్‌ను దీవించండి

మదనపల్లె : అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలంతా దీవించాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా కోరారు. బుధవారం మండలంలోని అంకిశెట్టిపల్లె సచివాలయ పరిధిలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నవాజ్‌బాషా.. నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా కలిగిన లబ్ధిని వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన బోర్డును ఆవిష్కరించారు. అలాగే స్థానిక నాయకులు, గ్రామపెద్దల సమక్షంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేద, బడుగు, బలహీనవర్గాల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను వివరించడంతో పాటు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మంచిని ప్రజలకు తెలియజేసేందుకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శరత్‌రెడ్డి, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ జి.వెంకటరమణ, డైరెక్టర్ తట్టిశ్రీనివాసులురెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, వైస్ ఎంపీపీ డిష్ రమణ, వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డిప్రసాద్, బండిమనోహర్, సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మదనపల్లె : వై ఏపీ నీడ్స్ బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

సంక్షేమ పథకాల ప్రదాత సీఎం జగన్

కలికిరి : సంక్షేమ పథకాల ప్రదాతగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదర్శవంతమైన పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ అన్నారు. మండల పరిధిలోని కలికిరి–3 గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి చేతుల మీదుగా చెరువుముందరపల్లి బస్టాప్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాలలో సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మెన్ సతీష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రెడ్డెప్ప, ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్టిడి హరి, ఎంపీటీసీ సభ్యుడు భోగేష్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఐ హనీఫ్, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు

గుర్రంకొండ : జగనన్న పాలనలోనే రాష్ట్రంలో అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని జెడ్పీటీసీ సభ్రీన్ ముక్తియార్ అన్నారు. బుధవారం మండలంలోని చెర్లోపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు ఇచ్చారో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ చెర్లోపల్లె సచివాలయం పరిధిలో ఉన్న 1008 కుటుంబాలకు రూ. 21,29,01,436ను ప్రభుత్వ పథకాల రూపంలో ప్రజలకు నేరుగా అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, నాగేంద్ర, నరసింహారెడ్డి, ఈవోపీఆర్‌డీ బ్రహ్మానందరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అందాలంటే జగనే రావాలి

వాల్మీకిపురం : కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే రావాలని సర్పంచ్ గుర్రప్ప, మండల పార్టీ అధ్యక్షుడు నీళ్లభాస్కర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గండబోయనపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో శీనా, రాజన్న, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్ రెడ్డి, రాయుడు, క్రిష్ణాంజనేయులు, రెడ్డెప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే జగనన్న ధ్యేయం

పెద్దమండ్యం : పేదల సంక్షేమమే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక అన్నారు. మండలంలోని కలిచెర్ల గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను, సచివాలయం పరిధిలోని కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిపొందిన వివరాల డిజిటల్ బోర్డ్‌ను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలను తీసుకొచ్చి పేదల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్‌రావు, జెడ్పీటీసీ పీరమ్మ, ఎండిసి అధ్యక్షుడు గుర్రం రమేష్, గ్రామ సర్పంచ్ జింకా విశ్వనాథ, ఈవోపీఆర్‌డి జనార్ధన్, మండల పార్టీ కన్వీనర్ చాంద్‌బాషా, జెఎస్‌వి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, మాజీ సర్పంచ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే మరింత అభివృద్ధి సాధ్యం

కేవీపల్లె : ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డితోనే మరింత అభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ గజ్జెల శృతి అన్నారు. బుధవారం మండలంలోని ఎంపీపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రతి కుటుంబానికి ఏదోవిధంగా లబ్ధి జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో జరిగిన అభివృద్ధి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ పొత్తపు సతీష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం మండల కన్వీనర్ గజ్జెల శీన్‌రెడ్డి, సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

పీలేరురూరల్ : అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నట్లు ఈవో పీఆర్‌డీ జయమ్మ అన్నారు. బుధవారం మండలంలోని కాకులారంపల్లె గ్రామ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్ధయ్య, నాయకులు సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

కురబలకోట : రాష్ట్రాభివృద్ధి కోసం మళ్లీ సీఎంగా జగనన్నే కావాలని జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి. దస్తగిరి అన్నారు. కురబలకోట సచివాలయం వద్ద బుధవారం వైనీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ సుక్కా సుజాత ఆధ్వర్యంలో ప్రారంభమైంది. వారు మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచాయన్నారు. ప్రతి ఊరికి రోడ్డు సౌకర్యం ఏర్పడిందన్నారు. తాగు, సాగునీటి సమస్య లేదన్నారు. ఇంత కంటే ఏమి కావాలన్నారు. ఈశ్వర్ రెడ్డి, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, ఏఓ రాధ,శేషగిరి కుమార్, మనోహర్, బాబి, హరి తదితరులు పాల్గొన్నారు.



రామసముద్రం: వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేస్తున్న నాయకులు



కలికిరి: పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎండీసీ డైరెక్టర్ హరీష్ రెడ్డి, నాయకులు



వాల్మీకిపురం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం



పీలేరు రూరల్: మాట్లాడుతున్న ఈవోపీఆర్‌డీ జయమ్మ

సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి


మదనపల్లె : సచివాలయాల సిబ్బంది ప్రజలకు జవాబుదారీగా, బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జునరెడ్డి అన్నారు. మదనపల్లె పర్యటనలో భాగంగా బుధవారం ఆయన మండలంలో విస్తృతంగా పర్యటించి, ప్రభుత్వ పథకాల అమలుతీరు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదట వలసపల్లె మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ పనులను తనిఖీ చేశారు. ఉపాధికూలీలతో మాట్లాడారు. తర్వాత బసినికొండ–1 సచివాలయం, వైఎస్సార్ హెల్త్‌క్లినిక్, బసినికొండ–2 రామాచార్లపల్లెలో అంగన్‌వాడీ, ఆరోగ్యకేంద్రం, ఎంపీయూపీ పాఠశాలను సందర్శించారు. తర్వాత కొండామర్రిపల్లెలో ఆర్‌బీకే, సచివాలయ భవనాన్ని పరిశీలించారు. తట్టివారిపల్లెలో జగనన్నకాలనీ లేఅవుట్‌లో ఇళ్లనిర్మాణాలను పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. తర్వాత పట్టణంలోని జెడ్పీహైస్కూల్‌కు వెళ్లి మధ్యాహ్నభోజనాన్ని తనిఖీ చేశారు. డిజిటల్ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో చర్చించారు. నాడు–నేడు పథకంలో భాగంగా పాఠశాలల ఆధునీకరణ, సమకూరిన మౌలికవసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత వెలుగు కార్యాలయంలో స్వయంసహాయక మహిళా సంఘ ప్రతినిధులతో సమావేశమై వైఎస్సార్ ఆసరా, సున్నావడ్డీ పథకాలతో ప్రభుత్వం అందించిన ఆర్థికసహాయంతో వారి జీవితాల్లో వచ్చిన మార్పులను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు సాధికారతతో పాటు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం కలకాలం కొనసాగాలంటే.. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌డీఓ లక్ష్మీపతి, హౌసింగ్ డీఈ రామస్వామిరెడ్డి, ఏఈ దీనదయాళ్‌రాజు, పంచాయతీరాజ్ ఏఈ వెంకటరమణ, ఏపీఎం సురేష్, ఏపీఓ సుబ్రహ్మణ్యం, సీడీపీఓ సుజాత, ఏఓ రెడ్డెమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు పోతిరెడ్డి వసంత్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గ్రామీణాభివృద్ధి ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి

మండలాభివృద్ధికి సమన్వయ కృషి అవసరం

పీలేరు : మండలాభివృద్ధికి సమన్వయ కృషి అవసరమని, అందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఐక్యతగా పని చేయాలని ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ సేవలు సకాలంలో అందించాలని సూచించారు. మండలంలో కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య, విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు. జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయడానికి అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల స్థాయి అధికారులు శాఖల వారిగా ప్రగతిని చదివి వినిపించారు. సమావేశంలో తహసీల్దార్ ధనుంజయలు, ఎంపీడీఓ మురళీమోహన్‌రెడ్డి, జెడ్పీ కోఆప్టెడ్ సభ్యుడు షఫీ, మండల కోఆప్షన్ సభ్యుడు రెడ్డిబాషా, వైస్ ఎంపీపీ హరిత, సర్పంచ్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ కంభం సతీష్‌రెడ్డి

నాడు–నేడు పనులు పూర్తి చేయాలి

మదనపల్లె సిటీ : నాడు–నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలని సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి కరుణాకర్ అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాడు–నేడు పనులను వెంటనే పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్ మాట్లాడుతూ నాడు–నేడు పనులు నాణ్యతగా ఉండేలా చూడాలని కోరారు. అనంతరం పాఠశాలల వారీగా నాడు–నేడు పనులను ఏ మేరకు జరిగాయో ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్సుపర్సన్స్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి కరుణాకర్

పుస్తక పఠనాన్ని ప్రోత్సహించాలి

మదనపల్లె సిటీ : విద్యార్థుల్లో చదివే అలవాటును ప్రోత్సహించాలని మదనపల్లె ఆర్డీవో ఎం.ఎస్. మురళి అన్నారు. బుధవారం స్థానిక సీటీఎం రోడ్డులోని శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పుస్తక ప్రదర్శనను ఆర్డీవో ప్రారంభించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థుతల్లో చదివే అలవాటును పెంపొందించాలన్నారు. చదవటం ఒక కళ అని, పుస్తకాలను చదవటం చదవాలో తమ వద్దకు వస్తున్న విద్యార్థులకు గ్రంథపాలకులు అవగాహన కల్పించాలని సూచించారు సాంకేతిక యుగంలో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచేలా గ్రామస్థాయిలో డిజిటల్ లైబ్రరీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.



పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న ఆర్డీవో మురళి

విజేతలకు బహుమతులు

బి.కొత్తకోట : మానవత సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను నిర్వహించారు. బుధవారం విజేతలకు రూ.5వేలు విలువ కలిగిన మెడల్స్, షీల్డ్స్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం భాస్కర్, మానవత ప్రతినిధులు ఎన్.కృష్ణారెడ్డి, బి.వెంకటరెడ్డి, జి.రామచంద్రారెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

మదనపల్లె సిటీ : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా అబ్దుల్ హఖ్ జాతీయ అవార్డు, లైఫ్‌టైం అఛీమెంట్ అవార్డు అందుకున్న మదనపల్లెకు చెందిన బాబా ఫక్రుద్దీన్, మహమ్మద్‌ఖాన్‌లను బుధవారం ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా సన్మానించారు. ఉర్దూ భాషాభివృద్ధి, మైనార్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని అందులో భాగంగానే జాతీయ విద్యా దినోత్సవం నాడు అవార్డులు ఇవ్వడం సంతోషదాయమన్నారు. ఉర్దూ భాషాభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని తెలిపారు.

బోదేషావలికి అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారం



బోదేషావలిని సత్కరిస్తున్న దృశ్యం

పీలేరు రూరల్ : ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త బోదేషావలికి అబ్దుల్ కలాం జీవన సాఫల్య పురస్కారం లభించింది. బుధవారం తిరుపతిలోని ఆఫీసర్స్ క్లబ్‌లో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో బోదేషావలికి జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించారు. అధ్యక్షులు ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు, టీటీడీ విద్యాసంస్థల విద్యాశాఖ అధికారి కందుల నర హరి, రీచ్ గ్లోబల్ ట్రస్ట్ గంగవరపు శ్రీదేవి, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్షురాలు డాక్ట ఎస్. సరోజమ్మ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గ్యారంపల్లె గురుకులం విద్యార్థులు

కేవీపల్లె : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో మండలంలోని గ్యారంపల్లె ఏపీ గురుకుల పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభ చూపి 20 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ బ్రహ్మాజీ, పీఈటీ పురుషోత్తం తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు బుధవారం పాఠశాలలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌జీఎఫ్ అండర్ 19, అండర్ 17, అండర్ 14 విభాగల్లో హ్యాండ్ బాల్, కబడ్డీ, నెట్‌బాల్, క్రికెట్, రగ్బీ, రోప్ స్కిప్పింగ్, అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

ములకలచెరువు : మండలంలోని చౌడసముద్రం సమీప పొలాల్లో జూదం ఎక్కువగా సాగుతోందని సమాచారం అందుకున్న ఎస్ఐ గాయత్రి సిబ్బందితో వెళ్లి బుధవారం పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పట్టుబడిన ఆరుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.30 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విజయోత్సవ సభకు తరలిరండి

కలికిరి : ఈ నెల 19న మదనపల్లిలో నిర్వహించనున్న మాలమహానాడు 25 సంవత్సరాల విజయోత్సవ బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎస్టీడి హరి పిలుపునిచ్చారు. మండలంలోని మర్రికుంటపల్లిలో హలో మాల చలో మదనపల్లి పోస్టర్లను ఆవిష్కరించారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి, అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతోందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా అన్నారు. బుధవారం మండలంలోని సీటీఎం–1 పంచాయతీలో సర్పంచ్ ఆనందపార్థసారధి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ నాలుగున్నరేళ్ల పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కుల,మత,పార్టీ ప్రస్తావన లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జగనన్న అందించిన పథకాల లబ్ధికి సంబంధించిన బుక్‌లెట్స్‌ను అందజేశారు. స్థానిక సమస్యలు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. మంచిచేసిన ప్రభుత్వానికి మద్దతు తెలిపి, సంక్షేమ పాలనను మరోసారి తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, మండల కన్వీనర్ దండుకరుణాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, ఆర్‌బీకే చైర్మన్ శివారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ పొగాకువీరప్రతాప్, బండిమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కలికిరి: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీడీఓ గంగయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో బుధవారం మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు బాల్య వివాహాల నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. విద్యార్థినులకు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎంపీపీ నూర్జహాన్, జెడ్పీటీసీ సభ్యురాలు పద్మజ, తహసీల్దారు భాగ్యలత, ఎంఈఓలు కరీముల్లా, నాగార్జున పాల్గొన్నారు.

కురబలకోటలో కేంద్ర ప్రభుత్వ పథకాల పరిశీలన

కురబలకోట : కేంద్ర సెక్రటేరియట్ సర్వీసులో కొత్తగా ఉద్యోగంలో చేరిన ఏఎస్‌ఓలు (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు) అంకుర్‌ధరియా, తేజు ప్రకాష్, అదిరా దూబే, మన్‌మిత్‌సింగ్, మనోకుమార్ రాఘ్ , అనురాగ్ నస్వాల్ కురబలకోట మండలంలో బుధవారం వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను పరిశీలించారు. తొలుత బ్రాహ్మణ ఒడ్డుపల్లెలో స్వామిత్వ, అనంతరం అంగన్వాడీ కేంద్రం, చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఆయా శాఖల అధికారులతో పాటు స్థానికులతో మాట్లాడారు. అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వీరు క్షేత్ర స్థాయిలో వీటి అమలు గురించి అధ్యయనం చేశారు. వీరి వెంట డీఎల్‌పీఓ నాగరాజు, ఎంపీపీ బి. దస్తగిరి, ఎంపీడీఓ దిలీప్‌కుమార్, సర్పంచులు పోరెడ్డి విశ్వారెడ్డి, సుక్కా సుజాత, తహసీల్దార్ భీమేశ్వరరావు, షుకూర్, కార్యదర్శి శేషగిరి కుమార్,గఫూర్, నాగవేణి, వీఆర్వో ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.


కురబలకోట: అన్నమయ్య జిల్లాలోని కురబలకోట మండలంలో బుధవారం నల్గురు ట్రైనీ కలెక్టర్లు పర్యటించారు. శిక్షణలో భాగంగా అంగళ్లు గ్రామం బ్రాహ్మణ ఒడ్డుపల్లె స్వామిత్ర, కురబలకోటలో అంగన్‌వాడీ కేంద్రం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వీరు పరిశీలించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ముస్సోరిలో శిక్షణ పొందుతున్న వీరు క్షేత్ర స్థాయిలో వివిధ ప్రభుత్వ పథకాల గురించి అద్యయనం చేశారు. రోడ్లు,పరిసరాలు బాగున్నాయని ప్రశంసిమచారు. ప్రజలతో మమేకం అయ్యారు. ప్రజల స్థితిగతులు, జీవనశైలి, సాంప్రదాయం, ఆచార వ్యవహారాల గురించి తెలుసుకున్నారు.



ఒడ్డుపల్లెలో కేంద్ర పథకాలపై ఆరా తీస్తున్న ఏఎస్‌ఓలు

కందిసాగులో మెలకువలు పాటించాలి

గుర్రంకొండ : కంది సాగులో యాజమాన్య పద్ధతులతో పాటు మెలకువలు పాటించాలని జిల్లా వ్యవసాయశాఖ ఏడీఏ శ్రీకాంత్ అన్నారు. బుధవారం మండలంలోని తరిగొండ ఆర్బీకేలో రైతులకు కంది సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కందిపంట పూతదశలో ఆవహించే శనగపచ్చ పురుగు నివారణ కోసం వేపనూనె ఒక ఎంల్‌ను ఒకలీటరు నూనెలో కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. వెర్రితెగులు నివారణకు గంధకం రెండు గ్రాములు చొప్పున లీటరు నీటిలో కలపి పిచికారీ చేయాలన్నారు. విత్తనాలు నాటిన రెండునెలలకు ఒమేట్ అనే మందును రెండుమీల్లీ లీటర్లు చొప్పున లీటరు నీటిలో కలిపి పంటపై పచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రత్నమ్మ, ఎంపీఈవో మహేష్‌నాయక్, రైతులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శ్రీకాంత్

సీపీఐ నిరసన దీక్షను విజయవంతం చేయండి

పీలేరు : ఈ నెల 20, 21న విజయవాడలో నిర్వహించనున్న సీపీఐ నిరసన దీక్షను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబశివ అన్నారు. బుధవారం పీలేరులో నిరసన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాల పునఃపంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. విభజన చట్టంలో పొందపరచిన హామీలకు కేంద్రం తిలోదకాలు ఇచ్చి, వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్, నాయకులు నరసింహులు, సాలమ్మ, చిన్నప్ప, కృష్ణయ్య పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు